# అభివృద్ధి బాటలో కెసిఆర్.. డీజిల్ పోయలేని స్థితిలో రేవంత్ సర్కార్



- రేవంత్ మాటలు కోటలు దాటుతాయి
- చేతలు గడపలు కూడా దాటవు
- సఫాయి కార్మికుల జీతాలు చెల్లించడంలో జాప్యం
- కెసిఆర్ పాలనలో దేశంలో ఆదర్శంగా తెలంగాణ పల్లెలు
- రేవంత్ పాలనలో రాష్ట్రమంతా అస్తవ్యస్త
- నర్సాపూర్ పర్యటనలో మాజీ మంత్రి హరీష్ రావు




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 24 జూన్ 2025 పేజీలు : 10


## వన మహోత్సవం" లక్ష్య సాధనకు
# ప్రణాళికాబద్ధంగా కృషి




వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అధికారులకు సూచించారు.

## ఎక్కడ చూసినా ప్రమాదకరంగా..
# సీసీ రోడ్లు



**సంగారెడ్డి**

పల్లెల్లో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంటు రహదారులు నిర్మించారు. రవాణా సౌకర్యాలు మెరుగయ్యాయి. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. నిబంధనల ప్రకారం సీసీ రోడ్ల అంచులకు మొరం(సైడ్‌బర్మ్) పోయకపోవడంతో ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పనులు పూర్తయినట్లు గుత్తేదారులు ఎంబీలు రాయించుకొని బిల్లులు తీసుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ పరిస్థితి నెలకొంది. గుత్తేదార్ల నిర్లక్ష్యం అనర్థాలకు కారణమవుతోంది. సైడ్ బర్మ్ పోయకపోవడంతో రోడ్డు దెబ్బతింటోంది. సిమెంటు రహదారులు నేలకు ఎత్తులో ఉండటంతో ఇరువైపులా అంచులు మొనదేలి ఉంటున్నాయి.

# ప్రకృతి పరిరక్షణకి కట్టుబడి ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




నాశముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కల నాటే కార్యక్రమం నాశముక్త భారత్ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ మండల కేంద్రంలో గల . రాజ్ పల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సోమవారం ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించ బడింది. (సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం). ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా

# మొక్కలు భూగర్భ జలాలను పెంచడంలో సహాయపడతాయి

-మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష రెడ్డి

-సీఐ రంగాకృష్ణ

**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 23** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత 100 రోజుల ప్రణాళికలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ పెద్ద చెరువు కట్ట పైన హరితహార మొక్కలను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష రెడ్డి ఆధ్వర్యంలో నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ రంగాకృష్ణ, ఎస్ఐ శివానందం లు హాజరై వారి చేతుల మీదుగా మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నవి మొక్కలు మాత్రమేనని వీటి ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్, పచ్చల హారంగా ప్రాంతం రూపుదిద్దుకుటుందని మానసిక ఉల్లాసం కలుగుతుందని కమిషనర్ గణేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ టౌన్ ప్లానింగ్ దుర్గయ్య, ఎన్విరాన్మెంట్ మధు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన

**సిర్గాపూర్ జూన్ 23(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లాదసిర్గాపూర్ మండల కేంద్రంలోని జెడ్పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎస్సై వెంకట్ రెడ్డి, ఏఎస్ఐ నారాయణ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితంలో ఎప్పుడూ డ్రగ్స్ తీసుకోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అంతేకాకుండా మత్తుకు బానిసైన వారిలో చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎస్సై వెంకట్ రెడ్డి తో పాటు కానిస్టేబుల్ ఫరహన్, తైయ్యబా, రాధిక, పోలీస్ బృందం,




ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

-అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్

**అందోలు, జూన్ 23, (ప్రజాజ్యోతి):** నిజమైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కన్సాన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇండ్లకు మార్కింగ్ ఇచ్చిన సందర్భంగా యువ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పేదల గూడు బాగు చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం ముఖ్య ఉద్దేశమని నిరుపేదలు గౌరవప్రదంగా జీవించడానికి మంచి ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన కాలయాపనకు, నయవంచన మోసాలకు కాంగ్రెస్ చెల్లు చీటీ ఇచ్చిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజా పాలనలో ఇస్తూ ప్రభుత్వము ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన పట్ల తెలంగాణ ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని స్థానిక సంస్థల్లో తమ పార్టీ క్లీన్ స్వీప్



చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్, మాజీ ఎంపిటిసి బాలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న, నాయకులు చక్రాల వెంకయ్య, మొరబోయిన కృష్ణ, కమ్మరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెమింగ్ కంపెనీ సహకారం మరువలేనిది,,,,

ుమండల విద్యాధికారి బుచ్చనాయక్,

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్, 23.** శివ్వంపేట మండలం యం.పి.యు.పి.యస్.నవాబు పేట పాఠశాల లో ఫ్లెమింగ్ కంపెనీ నవాబుపేట సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించడం జరిగింది.సుమారు 120 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్స్. అందించడం అందజేశారు,మండల విద్యాధికారి కె.బుచ్చనాయక్ మాట్లాడుతూ,,,, ఫ్లెమింగ్ కంపెనీ సహకారం మరువలేనిది అన్నారు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ల్యాబ్ ఏర్పడుతోపాటు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు




చేశారు, ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ లబోర్టోరీస్ ఎల్ టి డి ప్రతినిధులు రాం కుమార్,రాజేంద్ర ప్రసాద్,కాంప్లెక్స్ హెచ్ యం.విజయలక్ష్మి .పాఠశాల హెచ్ యం.ఆర్.బాబా,యస్ సి.కాలని హెచ్ యం.సుందరి,అనిల్ కుమార్ రెడ్డి,నర్సాగౌడ్.రామచంద్ర రెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 35 వేల దరఖాస్తు లు స్వీకరించాం

పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్ లను ఆదేశించిన

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి),23 జూన్-** భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులు పరిష్కరించేందుకు పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ వీడియో సమావేశ హాల్ నందు భూభారతి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి సంబంధించి చేపట్టవలసిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికను ఆర్డీవోలు, తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓ భారతి రెవెన్యూ సదస్సులో 35 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కేటగిరి వారిగా తీసుకున్న దరఖాస్తులపై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మెదక్ ఆర్ డిఓ రమాదేవి తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, సంబంధిత తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనరసింహ తో కలిసి శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో కలిసి ఆ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడం తాము అదృష్టంగా భావిస్తున్నామని శివ్వంపేట మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ అన్నారు.తాము శ్రీశైల పుణ్యక్షేత్రానికి వెళ్లిన సమయంలో అదే సమయంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ అక్కడికి వచ్చిన విషయాన్ని బుర్ర మురళి గౌడ్ గుర్తు చేశారు. మంత్రితోపాటు తాము కూడా శ్రీశైలం శ్రీ మల్లికార్జున కున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపులి సతీష్, బొమ్మిడాల శంకర్, దినేష్ రెడ్డి, బుర్ర వినయ్, తదితరులు ఉన్నారు

# అభివృద్ధి బాటలో కెసిఆర్..





డీజిల్ పోయలేని స్థితిలో రేవంత్ సర్కార్
రేవంత్ మాటలు కోటలు దాటుతాయి
చేతలు గడపలు కూడా దాటవు
సఫాయి కార్మికుల జీతాలు చెల్లించడంలో జాప్యం
కెసిఆర్ పాలనలో దేశంలో ఆదర్శంగా తెలంగాణ పల్లెలు
రేవంత్ పాలనలో రాష్ట్రమంతా అస్తవ్యస్త
నర్సాపూర్ పర్యటనలో మాజీ మంత్రి హరీష్ రావు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) గాంధీజీ** కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తేవాలని కేసీఆర్ రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు,ట్రాలీ, ట్యాంకరు, ఇంటింటికి చెత్త బుట్టలను ఇచ్చి గ్రామానికి ఒక డంపింగ్ యార్డ్'లు నిర్మించి స్వచ్ఛమైన పల్లెలుగా తయారు చేసి "అభివృద్ధి బాటలో కేసీఆర్. కనీసం ట్రాక్టర్లలో డీజిల్ పోయాలేని పరిస్థితిలో రేవంత్ సర్కార్ " ఉందని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవ చేశారు. సోమవారం నర్సాపూర్ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి మండలంలోని చిప్పలతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ పంచాయతీకి ట్రాక్టర్లను ఇచ్చి పారిశుద్యాన్ని పారదోలాలని పల్లెలని అభివృద్ధి బాటలో నడిపింది కెసిఆర్ ప్రభుత్వమైతే, కనీసం ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని దీనస్థితిలో రేవంత్ సర్కార్ ఉందని దుయ్యబద్దారు. మాటలు కోటలు దాటుతాయి, కానీ చేతలు గడపలు కూడా దాటవని రేవంత్ పై హరీష్ రావు మండిపడ్డారు. గ్రామాలలో సఫాయి కార్మికులకు మూడు నెలల నుంచి జీతం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్యదర్శులను అడిగితే భయపడుతూ ఇప్పటివరకు 80 వేల రూపాయలు తన సొంత నిధుల నుండి గ్రామపంచాయతీకి ఖర్చు చేశామని తెలిపినట్లు పేర్కొన్నారు. గ్రామంలో 110 వీధి దీపాలు ఉండగా 80 దీపాలు కాలిపోయి 30 మాత్రమే పని చేస్తుండడం విడ్డూరమని, దానికి రేవంత్ పాలన ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ పల్లెలు ఉండేవి రేవంత్ ప్రభుత్వంలో రాష్ట్రమంతా అస్తవ్యస్తంగా తయారయిందని నిప్పులు గుప్పించారు. వర్షాకాలం మొదలైంది. చెత్త సేకరణ జరగకపోతే దోమలు ప్రబలి మలేరియా, డయేరియా లాంటి రోగాలు వస్తాయని, దీనికి రేవంత్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. గ్రామాల్లో మంచినీటి పైపులు పగిలిపోతే వాటిని రిపేర్ చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. సఫాయి కార్మికులకు జీతాలు రావడంలేదని ఆవేదన చెందుతున్నారని అన్నారు. సీఎం నెలకు ఒకసారైనా సచివాలయానికి పోయిన పాపాన లేదని, హైదరాబాద్ నుండి ఢిల్లీకి తిరగడమే సరిపోతుందని ఎద్దేవ చేశారు. టిఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం, కేసులు పెట్టడం రేవంత్ కి ఏమాత్రం తగదన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో కూర్చుంటే ప్రజల సమస్యలు ఎలా తెలుసుకుంటారని ఈ సందర్భంగా ప్రశ్నించారు..? హరీష్ రావు వెంట మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ ఆటల వేదిక కార్యక్రమం అద్భుతం

యువకుల్లో విద్యార్థుల్లో క్రీడాశక్తికి ఇది సోపానం,,,,
రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజా వెంకట గౌడ్ ఘనంగా ప్రపంచ క్రీడా ఒలింపిక్ దినోత్సవం,,,
హాకీ ఆర్చరీ ఫుట్బాల్ సెటిల్ పోటీల నిర్వహణ ప్రజల ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలే ప్రధానం,,,
యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ



**రామాయంపేట ప్రజా జ్యోతి జూన్ 23** విశ్వ క్రీడా కురుక్షేత్రం ఒలంపిక్ క్రీడా దినోత్సవం సందర్భంగా రామాయంపేట స్థానిక యువ జ్యోతిస్పోర్ట్స్ క్లబ్ ఫుట్బాల్ అర్చరిఅకాడమీ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు విన్యాసాలు వివిధ క్రీడల ప్రదర్శన రామయంపేట హైస్కూల్ మైదానంలో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట సిఐ రాజా వెంకట గౌడ్ ప్రారంభోత్సవం నిర్వహించారు ఆయన అర్చరిపోటీలలో విల్లుపట్టి బాణం వేసి క్రీడా పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ హాకీ టీమ్ల మధ్య జరిగిన పోటీలను కూడా ఆయన ప్రారంభించారు ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు సెటిల్ పోటీలు కూడా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యంగా ఈ క్రీడా పోటీలను ఉద్దేశించి ముఖ్య అతిథి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల క్రీడల పై ప్రజలకు విద్యార్థులకు యువకులకు ఎంతో ఆసక్తి ఏర్పడుతుందన్నారు ప్రపంచ క్రీడలపై అవగాహన ఏర్పడింది గాక వివిధ క్రీడలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు తమ పిల్లలను విద్యార్థులను క్రీడలకు అనుకూలంగా మార్చడం కూడా జరుగుతుందని ఆయన అన్నారు మామూలుగా కనిపించే క్రీడల కన్నా కఠినమైన మరియు జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో జరిగే విలువిద్య హాకీ క్రీడల్లో పిల్లలకు మరియు దర్బీ ది ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు ఇలాంటి కార్యక్రమాలకు అందరు సహకరించి క్రీడలనుముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు నవదీప్ అరుణ్ చిన్ను అక్ష యర తన్ సాయి శశాంక్ మహేష్ నాని సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జూన్ 23** ఆస్పత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, సోమవారం వెల్దుర్తి మండలంలోని రామాయపల్లి గ్రామానికి చెందిన నూనె గణేష్ కు 19500 విలువ గల చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తన స్వగృహంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, వేమారెడ్డి, పాల్వంచ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం...

బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** దేశానికి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. జాతీయ ఐక్యత. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బిజెవైఎం అధ్యక్షుడు బుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి.. రాజు.. సాయిలు.. శ్రీ కాంత్ ..తదితరులు పాల్గొన్నారు...

## తూప్రాన్ లో ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 23** జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా తూప్రాన్ మండల బిజెపి నేతల ఆధ్వర్యంలో సోమవారం తూప్రాన్ టౌన్లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ స్వాతంత్ర్యం తర్వాత జాతీయ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన నేత, ఆయన చూపిన మార్గం ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న విలువల పునాదిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ల పోచయ్య, సీనియర్ నాయకులు తాటి విట్టల్, దుర్గారాజు యాదవ్, నరసింహారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు జానకి గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, టౌన్ జనరల్ సెక్రెటరీ పోతురాజు శరత్, భూత అధ్యక్షుడు మంగలి నవీన్, వెంకట్ రాకేష్, కుంట రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ను డికోట్టిన కారు : యువకుడు మృతి





**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 23:** అతి వేగంగా వచ్చిన కారు బైక్ను బలంగా ఢీకొనడంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని కిస్టాపూర్ శివారులో జాతీయ రహదారి పక్కన బెలానో కారు బైక్ ను ఢీ కొట్టగా పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మృతుడు పాపన్నపేట మండలం సీతారాల గ్రామానికి చెందిన కన్నెబోయిన గంగారం వయసు (33) సంవత్సరాలు కల్గిన యువకుడు తన మోటార్ సైకిల్ నెంబర్ ఏపీ 12 ఎన్ 1745 గలదానిపై ఏడుపాయల నుండి మెదక్ వెలుతుండగా మార్గమధ్యలో గల తెలంగాణ క్రీడ ప్రాంగణము ముందర ఎంహెచ్ 765 డి రోడ్డుపైన వద్దకు రాగానే మెదక్ వైపు నుండి వస్తున్న బేలానో వైట్ కలర్ కార్ నెంబర్ టీ ఎస్ 07 ఎఫ్ కే 8424 గల కారు డ్రైవర్ అతివేగం అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మోటార్ సైకిల్ కు ముందు నుండి బలంగా డికొట్టడంతో తీవ్ర మైన రక్త గాయాలు కాగా యువకుడు అక్కడికక్కడే మృత్యు వాత పడ్డాడు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. కన్నెబోయిన నాగమణి ఫిర్యాదు చేయగా ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వన మహోత్సవం" లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్**




**సంగారెడ్డి , జూన్ 23, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం డీ.ఎఫ్.ఓ శ్రీధర్, పిడి డిఆర్డిఓ జ్యోతి లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా 2025 - 2026 వార్షిక సంవత్సరానికి ఆయా శాఖల వారీగా వన మహోత్సవం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేందుకు చొరవ చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. వన మహోత్సవం ను ప్రాధాన్యత అంశంగా భావిస్తూ, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం అయి ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు, సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా నర్సరీలను, వైకుంఠధామాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని అన్నారు. నాటిన మొక్కల స్థితిగతులను తప్పనిసరిగా పరిశీలన చేయాలని, వన మహోత్సవం అమలు తీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. నాటిన మొక్కలు ఏ స్థితిలో ఉన్నాయన్నది తెలియజేస్తూ వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయతీని విధిగా సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించాలన్నారు. నాటిన మొక్కలకు జియో టాకింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా మొక్కలు ఎండిపోయి ఆనవాళ్లు కోల్పోతే, అందుకు గల కారణాలను అన్వేషించాలని, ఆ తప్పిదాలు మళ్ళీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని అన్నారు. గత సంవత్సరం మొక్కలు నాటిన ప్రదేశాలతో పాటు, ప్రస్తుత సంవత్సరంలో మొక్కలు నాటనున్న ప్రాంతాలలో తప్పనిసరిగా వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనాన్ని పెంపొందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అప్పుడే వన మహోత్సవం లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. కేవలం గుంతలు తవ్వి, మొక్కలు నాటి, వాటికి నీటిని అందించడంతో నే సరిపెట్టకోకుండా, ఫెన్సింగ్, మొక్కలకు సపోర్ట్ కర్రలను అమర్చడం వంటి వాటిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మొక్కల పెంపకం కోసం అందుబాటులో ఉన్న అన్ని వనరులు, కాంపోనెంట్ లను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దినాలు ఎక్కువ మొత్తంలో లభించడమే కాకుండా గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయం సమ కూరుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. బ్లాక్ ప్లాంటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చే 2026 లో చేపట్టే వన మహోత్సవం కోసం ఇప్పటి నుండే నర్సరీలలో మొక్కల పెంపకం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ ల ఆధ్వర్యంలో కూడా నర్సరీ నిర్వహణ చేపట్టాలని కమిషనర్ లను ఆదేశించారు. వన మహోత్సవం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా అంకిత భావం, సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన అధికారులకు హితవు పలికారు. సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ముఖాముఖీ కార్యక్రమం

**జిల్లా వ్యవసాయ శాఖ డాక్టర్ శివప్రసాద్**



**సంగారెడ్డి , జూన్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా రేపు అనగా (24, జూన్) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనీ 56 రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు, ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 3,32,955 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 383.47 కోట్ల రూపాయలు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. కావున జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో , ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.**



**సంగారెడ్డి , జూన్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఐ సి సి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సి.సి. రోడ్డునిర్మాణం డ్రైనేజ్ మెయింటెనెన్స్ కొరకు వినతి పత్రం ఇచ్చిన కాలనీ వాసులు..



**గజ్వేల్ జూన్ 23 ప్రజా జ్యోతి..** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ పదవ వార్డులో గతంలో సాంక్షన్ అయినా సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగ్ లతో కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తొమ్మిదవ పదవ వార్డులో గతంలో సీసీ రోడ్ల నిర్మాణం కొరకు బడ్జెట్ విడుదలైంది కానీ నేటికీ కూడా రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించలేదు. ఇట్టి రోడ్డు 9వ, 10వ వార్డు మరియు ఎస్.సి కాలనికి పోవు రోడ్డు అయినందున మరియు ఇట్టి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయగలరని, వర్షాకాలం కావడం వల్ల రోడ్డుపైన వర్షపు నీళ్లతో బురద మాయమై మెయింటెనెన్స్ లో బాగు చేయాల్సినటువంటి సిసి రోడ్లను చేయకుండా వదిలేయడం వల్ల సీజనల్ వ్యాధికి ప్రజల గురవుతున్నారని, త్వరగా వార్డులో రోడ్డు పనులు ప్రారంభం చేసి అక్కడక్కడ సరిగా లేని మురికినీటి కాలువలను కూడా బాగు చేసి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఇట్టి రోడ్డు మెయిన్ రోడ్డు నుండి వస్తుండగా పాత కూరగాయల మర్కెట్ వద్ద రోడ్డు వెడల్పు చాలా చిన్నదిగా ఉన్నందున ప్రజల రాకపోకలకు ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కావున ఇట్టి రోడ్డును కొంచం వెడల్పుగా చేయగలరని కోరుచున్నాము. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు మనోహర్ సెట్ ఉప్పల శ్రీనివాస్ నర్సింలు నాయిని రాములు మేర శ్రీనివాస్ మల్లారెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి పరిరక్షణకి కట్టుబడి ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి ) జూన్-23 :** నాశముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కల నాటే కార్యక్రమం నాశముక్త భారత్ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ మండల కేంద్రంలో గల . రాజ్ పల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సోమవారం ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించ బడింది.(సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం). ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా సంక్షేమ శాఖ పని చేస్తోంది అని చెప్పారు.తరువాత విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, నాశముక్త భారత్ లక్ష్యాలపై విలువైన సందేశాన్ని అందించారు.మత్తుకు వ్యతి రేకంగా సమాజంలో మార్పు తీసుకు రావాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణకి కట్టుబడి ఉండాలని, విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్పరిణామాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమావతి, ఎంపీడీవో రఘు సంబంధిత ఉపాధ్యాయులు గ్రామస్తులు సిబ్బంది, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రేషన్,ఈకేవైసీపై అధికారుల సమీక్ష సమావేశం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 23:** సోమవారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని రైతు వేదిక నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జి) గంగమల్లు నేతృత్వంలో రివ్యూ సమావేశం జరిగింది.నర్సాపూర్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలు నర్సాపూర్, శివ్వంపేట, తూప్రాన్, మనోహరాబాద్ నుండి వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు,ఆత్మ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే పి ఎం కిసాన్ పథకం కోసం ఈకేవైసీ నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న పథకాలపై చర్చ జరిగింది.రేపు జరగబోయేన వీడియో కాన్ఫరెన్స్‌కి రైతులు భారీగా హాజరై,అందులోని సమాచారాన్ని ఉపయోగపడే విధంగా అన్నారు దానిని సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన సూచించడం జరిగింది

## మహనీయులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ

ఘన నివాళులర్పించిన బాజపా




**మెదక్( ప్రజాజ్యోతి ) జూన్ 23 :** భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి బలిదాన్ దివస్ను పురస్కరించుకొని సోమవారం మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఘన నివాళులర్పించారు. భారతదేశానికి అసలైన జాతీయత భావనను పరిచయం చేసిన మహనీయుడని కొనియాడారు. భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి శ్యామ్ రావు, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యేన్ రెడ్డి ,సి హెచ్ శ్రీనివాస్ , ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రెడ్యా నాయక్ , మెదక్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సతీష్ ,మెదక్ జిల్లా ఎస్పీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, కుమార్ నాయక్, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు బిక్షపతి, మోహన్ నాయక్ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఏమి చేశారని సంబరాలు..!

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**జగదేవపూర్: జూన్ 23(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా సక్రమంగా అందించకుండానే నేడు రైతు సంబరాలు సిద్ధమవడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఎకరానికి 12 వేల చొప్పున రైతు భరోసా అందిస్తామని ప్రగల్భాలు పలికారని ఆరోపించారు. తీరా చూస్తే రైతులకు సక్రమంగా రైతు భరోసా అందించలేదని విమర్శించారు. గతేడాది యాసంగిలో రైతు భరోసా పేరిట సంబరాలు చేసుకోవడం ఏందుకని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడానికి తప్ప రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఆరోపించారు. రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పంటకాలానికి పెట్టుబడి సాయం రాక ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మహిళలకు ప్రతినెలా పించను అందిస్తామని నేడు ఏడాది దాటిన ఒక్కరికి కూడా పింఛను అందించలేదని వాపోయారు. గుంట భూమి లేని ఉపాధి హామీ కూలీలకు ఆత్మీయ భరోసా అందిస్తామని చెప్పి నేడు ఒక్కరికి కూడా అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కింద ప్రారంభం అయినప్పటికీ చాలా పాఠశాలలో సమస్యలు రాజ్యమేలుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసి రైతు సంబరాలు చేసుకోవడం రైతులను మభ్య పెట్టడమేనన్నారు

# జన సంఘ్ (బిజెపి) వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు





**గజ్వేల్ జూన్ 23, ప్రజా జ్యోతి** డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో వారి యొక్క చిత్రపటానికి నివాళులు అర్పించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాంగణంలో మొక్కను నటడం జరిగింది.భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గొప్ప దేశభక్తుడు, దూరదృష్టి గల నాయకుడు విద్యావేత్త, మనందరికీ స్ఫూర్తిదాయకమైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ పార్లమెంటులో నెహ్రూ విధానాలను డాక్టర్ ముఖర్జీ తీవ్రంగా తప్పుబట్టారు. సభలో చర్చ సందర్భంగా నెహ్రూ ఒకసారి డాక్టర్ ముఖర్జీని చూపిస్తూ 'జనసంఘ్ ఒక మతతత్వ పార్టీ, నేను జనసంఘ్ ను అణిచివేస్తాను'అని అన్నారు ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు నాయని సందీప్, మద్దురి నరసింహ, సీనియర్ నాయకులు ఎల్లు రామిరెడ్డి, మఠం కుమారస్వామి, కుడుక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, చిలువేరు జనార్ధన్, ఎల్కంటి సురేష్,మన్నెం శశిధర్ రెడ్డి, నత్తి శివకుమార్, పెండ్యాల శీను, నాగు ముదిరాజ్, చెప్యాల వెంకటరెడ్డి, నీరజ, సుమతి, మమత, స్వరాజ్యలక్ష్మి, మంద వెంకట్, ప్రసాద్, విజయ్, బార్ అరవింద్, హరికుమార్, కిష్టా గౌడ్, తలారి రాజు, గడ్డమీద ప్రశాంత్, శ్రీరామ్ కృష్ణ, పంజాల శివకుమార్, రాజేశ్వర్ చారి, గోపాల్ యాదవ్, రామకృష్ణ, అరుణ్, తిప్పతి నరేష్, అభి, సందిరి రాజు,చీర్ల స్వామి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలందరికీ పూర్తి న్యాయం

**నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఆవుల రాజి రెడ్డి,**
**మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 23:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ప్రజలందరికీ పూర్తి న్యాయం జరుగుతుందని టి పి సి సి కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రెడ్డి ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సోమవారం మీడియాతో మాట్లాడుతూ అన్నారు.శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన నిరుపేదలకు మంజూరైన 40 ఇందిరమ్మ ఇండ్లకు చింతల వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లూరి మాధవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కమలాపూర్ సింగ్ చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి,నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ హయాంలో జరగని అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమలుతున్న విషయాన్ని వారు గుర్తు చేశారు.గోమారం గ్రామానికి 40 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల తమతోపాటు నిరుపేదల కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని పెద్దపట్లూరి మాధవరెడ్డి మాట్లాడుతూ అన్నారు.మేజర్ గ్రామపంచాయతీ అయిన గోమారం గ్రామానికి అవసరమైతే నిరుపేదలైన మరో వంద మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని ఆవుల రాజిరెడ్డి ప్రకటించడంపై మాధవరెడ్డి సంతోషం అమలవుతున్న సంక్షేమ పథకాలను తీరును చూసి ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పట్టం కడతారని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సభ్యులు నరసింహారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్,దొంతి రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సిర్గాపూర్ జూన్ 23(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా** సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్ తండ్రి పండరి పటేల్, నరసమ్మ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని చెప్పిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ్ రావ్ పాటిల్, అంబదాస్, పండరి రెడ్డి, బాల్ రెడ్డి, రఫీక్, గొల్ల వెంకన్న, గొల్ల సాయిలు, గొల్ల నర్సింలు, చాకలి శ్రీనివాస్, శంకర్, గొల్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు.. నిరు పేదలకు వరం



**అందోలు, జూన్ 23, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హామీ పత్రాలు అందించి, ముగ్గు వేసిన సందర్భంగా నిలువ నీడ లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ఓ వరం లాంటిది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లకు సోమవారం ముగ్గులు వేసి, హామీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిజమైన పేదలకు, నిలువ నీడలేని వారికి పక్షపాత రహితంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇందులో ఎటువంటి అవకతవకలకు తావు లేదని, కచ్చితంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, వీరికి ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల ఆర్థిక సాయం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పట్లోళ్ల ప్రవీణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, మహేష్, రాజు, మిరుదొడ్డి ప్రమీల, లబ్ధిదారులు బస్వాపూర్ మల్లమ్మ, మానయ్య, సర్జన్, సురేష్, దుర్గమ్మ, రత్నమ్మ, సరూప వార్డ్ ఆఫీసర్ ఇష్ట కార్, హౌసింగ్ డి ఈ, నారాయణ, గూడెం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు బానిసై జీవితాన్ని కోల్పోవద్దు

**వెల్దుర్తి ఎస్సై టి రాజు**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 23** యవత డ్రగ్స్ బారిన పడొద్దని, విలువైన జీవితాన్ని కోల్పోవద్దని వెల్దుర్తి ఎస్ఐ రాజు సూచించారు. యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉన్నత లక్ష్య సాధనకై కృషి చేయాలని, వెల్దుర్తి ఎస్ఐ రాజు అన్నారు.అంతర్జాతీయ యాంటి డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు,ఆర్థిక,సామాజిక దుష్పరిణామాల పై అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై రాజు, కానిస్టేబుల్ మాణిక్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.